క్లుప్తంగా

పని ప్రదేశంలో సదుపాయాలు తప్పనిసరి

మెరకముడిదాం: ఉపాధి పనులు చేసే చోట వేతనదారుల కోసం టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లదేనని ఎంపీడీఓ ఎం.పావని అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉపాధిహామీ టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేతనదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేసేలా చూడాలన్నారు. వేతనదారులకు 100 పనిదినాలు కల్పించాలని, జాబ్‌కార్డు ఉన్నవారే పనులకు హాజరు కావాలని, ఒకరికి బదులు వేరొకరు పనికి హాజరు కాకుండా చూడాలన్నారు. ఇన్‌చార్జి ఏపీఓ నరేంద్ర పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఎఫ్ఓ రవిప్రసాద్

గజపతినగరం: అగ్నిప్రమాదాల నివారణపై స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో సిబ్బందికి గజపతినగరం ఫైర్ ఆఫీసర్ ఎం.ఎస్.వి. రవిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు సంభవించే టప్పుడు మంటలను అదుపు చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

రీసర్వేతో భూసమస్యలకు పరిష్కారం



రైతులకు భూయాజమాన్య హక్కుపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ హైమావతి

గంట్యాడ: 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం'లో భాగంగా చేపడుతున్న సమగ్ర రీసర్వే ద్వారా ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తోందని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. మండలంలోని డొంకాడ గ్రామంలో సర్వే పూర్తి కావడంతో రైతులకు యాజమాన్య ఆస్తి ధ్రువపత్రాలను బుధవారం పంపిణీ చేశారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, సర్పంచ్ కర్రి ముత్యాలమ్మ, ఎంపీటీసీ అలివేలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

దత్తిరాజేరు: మండలంలోని టి.భూర్జవలస మధుర గ్రామం తిమిటీరు నుంచి మెరకముడిదాం మండలం గొట్టిపల్లి గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ బుధవారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి ఉపాధిహామీ నిధులు రూ.1.08 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, సర్పంచ్ మంత్రి క్రాంతికుమార్, జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ మండల శ్రీను, తిమిటీరు గ్రామపెద్ద అప్పలనారాయణ పాల్గొన్నారు.

నారీ శక్తి ఫిట్‌నెస్ రన్



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

వేపాడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో నారీ శక్తి ఫిట్ నెస్ రన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్రం మండల కో-ఆర్డినేటర్లు జగదీష్, నాగమణి మాట్లాడుతూ నిత్యం వాకింగ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు.హెచ్‌ఎం ఎస్.ఎస్. వల్లీ, పీడీ డి.ప్రసాదరావు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

భోగాపురం: భారత దేశ రక్షణ మంత్రిత్వ శాఖ ఆర్అండ్‌డీ ఆర్గనైజేషన్ అధికారులు పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో ఈ నెల 12 నుంచి 15 వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో ప్రయోగాత్మక విమాన ట్రయల్ రన్ చేస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శ్యామ్‌ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సమయాల్లో రెండు మండలాలకు చెందిన మత్స్యకారులు చేపల వేటకు వెళ్లి ప్రమాదకర డేంజర్ జోన్‌లోకి ప్రవేశించవద్దని పేర్కొన్నారు.

ఎన్నికల సమరానికి సిద్ధం కండి

- బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ డిప్యూటీ కో-ఆర్డినేటర్,జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): సార్వత్రిక ఎన్నికల సమరానికి వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, గృహసారథులు, కార్యకర్తలు, గ్రామవలంటీర్లు సిద్ధంగా ఉండాలని, పార్టీ విజయానికి శాయశక్తులా కృషి చేయాలని ఆపార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ డిప్యూటీ కో-ఆర్డినేటర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయం లో గుర్ల మండల బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, గ్రామవలంటీర్లు, పార్టీ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను ప్రతి ఒక్క రూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రజాప్రతినిధులు, నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, వ లంటీర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృ ద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ రానున్న 40 రోజులూ ఎంతో విలువైనదని, సమయాన్ని వృథా చేయ కుండా రాజకీయ ప్రణాళికలతో అందరూ సమైక్యంగా పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఆపార్టీ సానుభూతిపరులు, జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చిన వారికే పథకాలు అందేవని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఈ ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొత్స సందీప్‌బాబు, రాజాం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు కె.వి.సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, మండల నాయకుడు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ ప్రారంభం



బొండపల్లి: జెండా ఊపి క్రాష్ పోగ్రామ్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ చలంనాయుడు



లక్కవరపుకోట: సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీపీశ్రీనివాసరావు



గంట్యాడ: క్రాష్ పోగ్రామ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ హైమావతి, జెడ్పీటీసీ నరసింహమూర్తి



జామి: :జామిలో క్రాష్ ప్రోగ్రామ్ వాహనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సరయు

బొండపల్లి/లక్కవరపుకోట/గంట్యాడ/జామి: వేసవిలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా సమ్మర్ క్రాష్ పోగ్రామ్ నిర్వహిస్తున్నామని బొండపల్లి, లక్కవరపుకోట, గంట్యాడ,జామి ఎంపీపీలు చల్లా చలంనాయుడు, గేదెల శ్రీనివాసరావు, ఎంపీపీ పీరుబండి హైమావతి, గంట్యాడ, జామి జెడ్పీటీసీలు వర్రి నరసింహమూర్తి, గొర్లె సరయు తెలిపారు. ఆయా మండల పరిషత్ కార్యాలయాల వద్ద సమ్మర్ క్రాష్ పోగ్రామ్ వాహనాలను బుధవారం వారు జెండా ఊపి ప్రారంభిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోని చేతి బోర్లను సిబ్బంది పరిశీలించి, అవసరమైన వాటికి మరమ్మతులు చేపడతారని చెప్పారు. బొండపల్లిలో ఎంపీడీఓ ఎస్.హరిహరరావు, ఏఓ డి.వెంకటరమణ, మండల పరిషత్ కార్యాలయ సీనియర్ సహాయకులు ఎస్.శ్రీనివాసరావు, బొండపల్లి ఎంపీటీసీ బండారు శ్రీను, ఉప సర్పంచ్ కోళ్ల వెంకటరమణ, ఎల్.కోటలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ యు.చంద్రకళ, ఎంపీడీఓ కె.రూపేష్, మాజీ సర్పంచ్ జామి అప్పలరాజు, నాయకులు కొట్యాడ మహేష్, గంట్యాడలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఎంపీడీఓ వై.భవాని, జామిలో ఎంపీడీఓ తిరుమలరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రుూన్సీ, ఈఓపీఆర్డీ శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు ఎన్నింటి శేషు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.


సేవా కార్యక్రమాలను విస్తరించాలి



లయన్స్ క్లబ్ రీజనల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరేన్‌ను సన్మానిస్తున్న వివిధ లయన్స్ క్లబ్‌ల గవర్నర్లు

గజపతినగరం: లయన్స్ క్లబ్‌లు ద్వారా సేవా కార్యక్రమాలు మరింత విస్తరింప చేయాలని జిల్లా లయన్స్‌క్లబ్ గవర్నర్ ఏ.గోపాలరావు సూచించారు. గజపతినగరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి లయన్స్ రీజనల్ చైర్ పర్సన్ బెల్లాన లక్ష్మీనరేన్ అధ్యక్షతన రీజనల్ లయన్స్ క్లబ్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సేవా కార్యక్ర మాలు చేపట్టాలని కోరారు. అనతరం రీజనల్ చైర్ పర్సన్ లక్ష్మీనరేన్, క్లబ్‌ల పూర్వ గవర్నర్ల ను సత్కరించారు. రీజనల్ పరిధిలోని 19 క్లబ్‌లకు అవార్డులు అందజేశారు. లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ పి.టి.కుమార్, లయన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధి డాక్టర్ బొంతలకోటి శంకరరావు, గజపతినగరం లయన్స్ క్లబ్ ప్రతినిధులు టి.ఈ.ఎస్.కె.బంగారరాజు, గేదెల జగదీశ్వరరావు, బోని శ్రీనివాసరావు, రమాదేవి, లయన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.లక్ష్మి, సభ్యులు ఆర్.అనురాధ, కల్యా ణి, కార్యదర్శి డాక్టర్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లాగ్ మార్చ్



గంట్యాడ: నీలావతి గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ బలగాలు

గంట్యాడ: సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరుతూ గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని విజయనగరం సబ్ డివిజన్ డీఎస్పీ ఆర్.గోవింద రావు తెలిపారు. మండలంలోని జగ్గాపురం, నీలావతి, నరవ గ్రామాల్లో రాష్ట్ర, కేంద్ర పోలీసు బలగాలతో కలిసి బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్‌ఐ సురేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.



గజపతినగరం: లోగీశ గ్రామంలో పోలీసుల కవాతు

గజపతినగరం మండలంలో..

గజపతినగరం: మండలంలోని మరుపల్లి, రామన్నపేట, కెంగువ, లోగిశ గ్రామాల్లో సీఐ ఎన్.ప్రభాకరరావు ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర పోలీసులు బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చర్యలు తప్పవన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎస్‌ఐ యు.మహేష్ పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

దత్తిరాజేరు: మైనర్లకు వాహనాలు ఇచ్చే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్.భూర్జవలస ఎస్‌ఐ లక్ష్మీప్రసన్నకుమార్ అన్నారు. ఎస్.భూర్జవలసలో బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మైనర్ల వల్లే జరుగుతున్నాయని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు.వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలని వాహనచోదకులకు సూచించారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

చీపురుపల్లి: మండలంలోని పి.కె.పాలవలస సచివాలయం పరిధిలో గురువారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభు త్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డి.శ్వేత బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పాల్గొంటారని, అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

అమ్మకు వందనం



తల్లులకు పాదపూజ చేస్తున్న విద్యార్థినులు

లక్కవరపుకోట: జమ్మాదేవిపేటలోని మహాత్మ జ్యోతీబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ యు.విజయ్‌కుమార్‌పాత్రో ఆధ్వర్యం లో బుధవారం అమ్మకు వందనంకార్యక్రమం నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థినులు వారి తల్లులకు పాదపూజ చేసి, వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం విద్యార్థులకు హాల్‌టికెట్లను ప్రిన్సిపాల్ అందజేశారు. అంతకుముందు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దేవరకొండ రవికుమార్ నేతృత్వంలో గణపతి పూజ చేశారు.

ఇళ్ల స్థలాల హక్కు పత్రాల పంపిణీ

శృంగవరపుకోట: ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల హక్కుపత్రాలను బుధవారం పంపిణీ చేశారు. మండలంలో 18 గ్రామాలకు చెందిన 1034 మంది లబ్ధిదారులకు హక్కు పత్రాలు పంపిణీ చేశామని తహసీల్దార్ తెలిపారు. జీసీసీ చైర్ పర్సన్ శోభా స్వాతి రాణి, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

గుర్ల: మండలంలోని కేజీబీవీ, గుర్ల, గుజ్జింగివలస ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు ధీర ఫౌండేషన్ అధినేత బొత్స సందీప్ సమకూర్చిన పరీక్ష సామగ్రిని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ కేసలి అప్పారావు బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒత్తిడికి లోనవకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ధీర ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయన్నారు. విజయనగరం సీతం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ మహిళా పక్షపాతి



బానాదిలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి



సమావేశానికి హాజరైన మహిళలు

వేపాడ: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని, మహిళా సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేశారని వైఎస్సార్‌సీపీ మహిళా సాధికారిత కమిటీ సభ్యురాలు, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి అన్నారు. మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి మండలంలోని బానాది, బల్లంకి, కుమ్మపల్లి గ్రామాల్లో మహిళలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మా ట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అధికశాతం మహిళలకే వర్తించేలా సీఎం జగన్ చేశారని చెప్పారు. పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పలు గ్రామాల మహిళా సర్పంచ్‌లు కర్రి యశోద, బీల రాజేశ్వరి, నౌడు అరుణ, మహిళా నాయకులు దుల్ల కుమారి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



పార్టీలో చేరిన కుటుంబాలతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, నాయకులు

వేపాడ: మండలంలోని ఆకులసీతంపేట గ్రామానికి చెందిన పలువురు తటస్థులు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సమక్షంలో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆగ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుల నేతృత్వంలో గ్రామానికి చెందిన ముదారపు ఈశ్వరరావు, భవానీ, కోలా రాజు, ఇసరాపు సతీష్, వీరన్న దొర, వెంకటేష్, నారాయణరావు, అప్పలరాజు, కోలా కుమార్, కోలా బ్రహ్మ అప్పారావు, నాని, గణేష్ వెంకటరావు తదితరుల కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో అంతా కలిసి పార్టీ విజయానికి కృషిచేయాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, ఏఎంసీ చైర్ పర్సన్ కస్తూరి, స్థానిక సర్పంచ్ సుంకరి రమణమ్మ, నాయకులు కేదారి బంగారయ్య, కేదారి వీరన్న దొర, సర్పంచ్‌లు గంగరాజు, కర్రి యశోద, నాయకులు రుద్ర వెంకటరావు, హరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

రాయితీలను సద్వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కృష్ణ

బొండపల్లి: ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగించుకునేలా వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తాళ్లపూడి కృష్ణ సూచించారు. మండలంలోని నెలివాడ రైతుభరోసా కేంద్రంలో మండల వ్యవసాయ సలహా మండలి సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పరికరాలను రాయితీపై అందించే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని సూచించారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు ప్రభుత్వం రాయితీపై బిందు,తుంపర సేద్యం పరికరాలను అందిస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలాఅవగాహన కల్పించాలని ఆశాఖ అధికారులకు గజపతినగరం సబ్ డివిజన్ ఏడీఏ కె.మహరాజన్ చెప్పారు. ఏఓ పి.వి.మల్లికార్జునరావు, ఉద్యానవనశాఖ అధికారి రాజశేఖర్, ఏఈఓ సంతోష్ కుమార్, వ్యవసాయ సలహామండలి సభ్యులు కోరాడ సత్యనారాయణ, ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ లయన్స్‌క్లబ్‌గా ఎంపిక



అవార్డు అందుకుంటున్న చీపురుపల్లి లయన్స్ క్లబ్ ప్రతినిధులు

చీపురుపల్లి: లయన్స్‌క్లబ్ జిల్లా 316-ఏ ప్రాంతీయ పరిధిలో చీపురుపల్లి లయన్స్‌క్లబ్, స్టార్స్ లయన్స్ క్లబ్ ఎంపికయ్యాయి. ఈ మేరకు లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఏ.గోపాలరావు చేతుల మీదుగా స్థానిక లయన్స్‌క్లబ్ ప్రతినిధులు అవార్డులు అందుకున్నారు. లయన్స్ క్లబ్ జిల్లా ప్రాంతీయ సమావేశం మంగళవారం రాత్రి గజపతినగరంలో రీజియన్ అధ్యక్షులు బెల్లాన లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 11 క్లబ్‌లు ద్వారా అందిస్తున్న సేవలను సమీక్షించారు. అందులో భాగంగానే చీపురుపల్లిలో నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం సేవలను గుర్తించి ఉత్తమ క్లబ్‌లుగా ఎంపిక చేసి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఎస్.సన్యాసిరావు, ఎస్.దుర్గారావు, ఎస్.వి.జి.శ్రీనివాసరావు, కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు చేరువ

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



చింతలపేట రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

గుర్ల: పరిపాలనలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సంస్కరణల ఫలితంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువయ్యాయని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు అన్నారు. మండలంలోని చింత లపేటలో రైతు భరోసా, హెల్త్‌వెల్‌నెస్ కేంద్రాల నూతన భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆనం దపురం నుంచి పూతికపేట వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పను లకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు లకు విత్తనాలు,ఎరువులు గ్రామాల్లోనే లభిస్తున్నాయని తెలిపారు. హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవ లు చేరువయ్యాయని చెప్పారు. అర్హులందరికీ పథకాలు అందించామని, సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇచ్చిన సీఎం జగన్‌ను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు , వైఎస్సార్‌సీపీ నాయకులు బొత్స సందీప్,ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయు డు, వైఎస్సార్‌సీపీ మండలఅధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూధనరావు, సర్పంచ్ పతివాడ భాస్కరరావు, ఎంపీటీసీ జమ్ము అప్పలనాయుడు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లమాంబ జయంతి



మొల్లమాంబ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శాలివాహనులు

లక్కవరపుకోట: తెలుగు కవయిత్రి ఆత్మకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను మండలం లోని రంగరాయపురం గ్రామంలో శాలివాహనులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మొల్ల మాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ కమిటీ కార్యదర్శి స్వయంభారపు కనకారావు మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని స్వచ్ఛమైన తెలుగులో రచించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని గుర్తు చేశారు. ఆమె జయంతిని సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర పండగగా ప్రకటించి, జరిపించడం గొప్పవిషయమన్నారు. కుమ్మరి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి జగనన్న చేసిన కృషికి కుమ్మరి కలస్తులు రుణపడి ఉంటారన్నారు. పంచాయతీ మెంబర్ బుడుమూరు రాము, సంఘం పెద్దలు వీరన్న పరదేశిరాజు, శ్రీను,నరసింహులు, సోములు తదితరులు పాల్గొన్నారు.